జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
మంగళవారం | 14 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 9



# రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**లింగాలగణపురం ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** – 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండలంలోని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మిగతా 2 లో...



# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళికెరీ
- పాల్గొన్న జిల్లా కలెక్టర్/ ఇంచార్జి బల్దియా కమిషనర్....

**హనుమకొండ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** జనగణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు శ్రీమతి భారతి హోళికేరి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్త జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్ల తో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ, మే 11వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో నిర్వహించాలని, ఇందుకోసం ఇండ్ల జాబితా బ్లాక్ లను సిద్ధం చేయడం, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి ప్రక్రియలో పారదర్శకతను మిగతా 2 లో...



# రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

- రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు – 2026' పోస్టర్ ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సోమవారం నుండి వారం రోజుల పాటు ఈనెల 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించనునట్లు తెలిపారు." శిక్ సే సురక్ష – టెక్నాలజీ సే పరివర్తన్" నేర్చుకోవడంతో రక్షణ – సాంకేతికతతో మార్పు అనే నినాదంతో ఈ ఏడాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "బీ ఏ రోడ్ సేఫ్టీ ఛాంపియన్" అంటూ పిలుపునిస్తూ, జిల్లాలోని వాహనదారులు, విద్యార్థులు, ప్రజలందరూ రహదారి నిబంధనలు పాటించి మిగతా 2 లో...

# బ్యాంకింగ్ కష్టాలకు చెక్..
# సంగెంలో డీసీసీబీ సేవలు షురూ..!

- -సంగెంలో డీసీసీ బ్యాంక్ శాఖ ప్రారంబించిన జిల్లా కలెక్టర్ సత్య శారద ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**స ంగెం, ఏ ప్రిల్1 3 ( ప్రజాజ్యోతి ) :** మండల కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ (PACS) కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంక్ (DCCB) బ్రాంచ్‌ను సోమవారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులు,మహిళా సంఘాలు మిగతా 2 లో...

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

## పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపా లన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ మిగతా 2 లో...

## రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి...)

సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా రహదారి ప్రమాదాల్లో భారత్ అగ్రస్థానంలో ఉండటం అందరిని ఆందోళనకు గురి చేస్తున్న అంశమని గత ఏడాది గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 ప్రమాదాలు జరగగా,అందులో దాదాపు 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల వల్ల జీడీపీలో సుమారు 3.14% ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, రహదారి ప్రమాదాలకు గురవుతున్న వారిలో 80 శాతం మంది 18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల వారే.కుటుంబానికి ఆధారమైన వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రహదారి ప్రమాదానికి గురైన వారిని కీలకమైన మొదటి గంటలో గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వ్యక్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం "రహ-వీర్" పథకాన్ని ప్రవేశపెట్టిందనిప్రాణాలు కాపాడిన వారికి రూ. 25 వేల రూపాయల నగదు బహుమతి అందజేయబడుతుందని, సహాయం చేసిన వారిపై ఎలాంటి పోలీసు లేదా చట్టపరమైన విచారణలు చేపట్టడం ఉండదని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధునిక సాంకేతికతను వాడుకుంటూనే,ట్రాఫిక్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్,జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్, డిపిఓ వెంకయ్య,డిపిఆర్ఓ రఫిక్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్ ),సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. అలాగే ఐఎస్ఐ ధృవీకరించిన హెల్మెట్ (శిరస్త్రాణం)లను మాత్రమే ఉపయోగించాలని, తద్వారా ప్రమాదాల సమయంలో తలకు పటిష్ట రక్షణ కల్పించి, ప్రాణ నష్టం తగ్గించవచ్చని వివరించారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్ లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. డీసీపీ మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు అరైవ్ – అలైవ్ కార్యక్రమ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని (280) గ్రామ పంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి, సమావేశాలను చేపడుతున్నామని, అదే విధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)



కాపాడాలని తెలిపారు. ఇండ్ల గణన, జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ / జీడబ్ల్యూఎంసీ ఇన్ చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, గృహాల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని, జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇట్టి ప్రక్రియను విజయవంతంగా చేపడతామని, ఇందుకోసం వారికి వెంటనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఇప్పటివరకు సుమారు 87 శాతం ఎన్యుమరేషన్ పూర్తయిందని, హౌస్ బ్లాక్ లిస్టింగ్ ప్రక్రియను నేటితో పూర్తిచేస్తామని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాన్ని సాధిస్తామని ఇంచార్జి కమిషనర్ పేర్కొన్నారు.ఈ దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశంలో బల్దియా ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

(మొదటి పేజీ తరువాయి...)



సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి,వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు.అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలీస్ జాగృతి బృందం , తెలంగాణ సాంస్కృతిక సారథి,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించాయి.అంతకు ముందు పోలీసుల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో వరంగల్ కమిషనరేట్ పలు ప్రాంతాల్లో జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేసి, సదరు వాహనం రోడ్డు ప్రమాదానికి గురి కావడానికి గల కారణాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే సామాగ్రి ని పోలీస్ అధికారులు ఎంఎల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లుకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, ఏఎస్పీ శుభం, ట్రాఫిక్ ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాత, టి.టి.సి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ, కేయుసి, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రవికుమార్, రంజిత్‌తో పాటు పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ కష్టాలకు చెక్.. సంగెంలో డీసీసీబీ సేవలు షురూ..!





(మొదటి పేజీ తరువాయి...)

మరియు చిన్న వ్యాపారులు ఇకపై సులభంగా రుణాలు, ఇతర ఆర్థిక సేవలను పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు(DCCB)కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు,ప్రజలు సమర్థవంతంగా ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. కలెక్టర్ సత్య శారదా మాట్లాడు తూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకింగ్ పనుల కోసం పట్టణాలకు వెళ్లే శ్రమ తగ్గాలని, సేవలు ప్రజల ముంగిటకే రావాలన్న ఉద్దేశంతో ఈ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధులు, సబ్సిడీలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరడానికి ఇలాంటి బ్యాంకింగ్ కేంద్రాలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలు మరియు రైతులు పొందే రుణాలను ఉత్పాదక రంగాల్లో పెట్టుబడిగా పెట్టి,ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆమె ఆకాంక్షించారు.బ్యాంక్ సిబ్బంది స్థానిక రైతులకు,నిరక్షరాస్యులకు బ్యాంకిం గ్ ప్రక్రియలపై అవగాహన కల్పిస్తూ,వారికి స్నేహపూర్వక సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిసి బ్యాంక్ సి.ఈ.ఓ.వాజీర్ సుల్తాన్,డిసిఓ నీరజా,నాబార్డ్ డిడిఎం రవి,వరంగల్ డిసైసిబి జనరల్ మేనేజర్ ఉష శ్రీ,తహసీల్దార్ రాజు కుమార్, ఎంపిడిఓ రవీందర్, ఏ.ఓ.జగదీశ్వర్,నూతన బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి,ప్రజాప్రతినిధులు నాయకులు రైతులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట దగ్ధం

**నల్లబెల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద జరిగిన ప్రమాదంతో భారీగా మొక్కజొన్న పంట దగ్ధమై బూడిదైన ఘటన చోటుచేసుకుంది. ట్రాన్స్ ఫార్మర్ వద్ద జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు 30 ఎకరాల మేర మొక్కజొన్న పంటతో పాటు రాశులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.25 లక్షల విలువ చేసే పంట నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సంఘటన జరిగినట్లు తెలిసింది ఎండిపోయిన మొక్కజొన్న కండలకు మంటలు అంటుకొని క్షణాల్లోనే పంట అంతా దగ్ధమైపోయింది. రైతుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఈ ప్రమాదంలో గుగులోతు హేమా, పున్నం నాగలక్ష్మి , పున్నం చంద్రు, ఇస్లావత్ ధర్మ, ఇస్లావత్ విజేందర్, ఇస్లావత్ రవి, ఇస్లావత్ లూలా, ధరావత్ ఆలు, భూక్య మహేందర్ తదితర రైతుల పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ములుగు, నర్సంపేట ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ, అప్పటికే మంటలు అదుపులోకి రాకపోవడంతో పెద్ద నష్టం జరిగింది. ఈ ఘటనపై మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ బాధిత రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.





# హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని రక్షించుకోండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ పిలుపు





**ఎల్కతుర్తి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు. గ్రామ ప్రజలు కోలాట బృందంతో ఘన స్వాగత కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి గ్రామ సర్పంచ్ రజిత స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండలో కూడా ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్రైవ్ అలైవ్ క్షేమంగా వెళ్లి తిరిగి రండి కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించడం అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం త్రిబుల్ రైడింగ్ చేయకపోవడం మద్యం సేవించి వాహనాలు గడపకపోవడం అత్యంత అవసరమని సూచించారు. గ్రామంలో 200 వాహనాలు ఉండగా 150 మందికి హెల్మెంట్ ఉండడం శుభపరిణామమనీ మిగతా వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. త్వరలో మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు. మరో అతిధి డీసీపీ దారా కవిత మాట్లాడుతూ, హెల్మెట్ వినియోగం ట్రాఫిక్ రూల్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. గ్రామ పంచాయతీ స్థాయిలో హెల్మెట్ లేకుండా ప్ర యాణించరాదని తీర్మానం చేయడం అభినందనీయం అన్నారు. ఒక ప్రాణ నష్టం కుటుంబాన్ని ఎంతగా దెబ్బతీస్తుందో గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించాలని సూ చించారు. మరో అతిధి కాజీపేట ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ప్రయాణం సురక్షితంగా పూర్తి కావాలని ఇతరులకు హాని కలగకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల ప్రాణభద్రత కోసం ఎంతో ముఖ్యమని చెప్పారు. గ్రామంలో తీసుకున్న నిర్ణయం ఆదర్శంగా ఉండి హెల్మెట్ లేని వారిని గ్రామంలోకి అనుమతించకూడదన్న తీర్మానం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ని ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

- హసన్ పర్తి సీఐ చేరాలు





**హసన్ పర్తి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రగతి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 వ రోజు లో భాగంగా సోమవారం హసన్ పర్తిమండలం నాగారం గ్రామ సర్పంచ్ లావణ్య సంతోష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ముఖ్య అతిధిగా హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు భద్రతపై ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ప్రయాణికులకు తెలిపారు. కుటుంబానికి యజమాని ఎంత అవసరమో బైక్ వాహనదారునికి హెల్మెట్ అంత అవసరం అని అయన తెలియజేసారు. తదనంతరం ప్రయాణికులతో భద్రత ప్రతిజ్ఞ చేపించారు. రాంగ్ రూట్ ప్రయాణం వల్ల జరిగే ప్రమాదాల గురించి క్లుప్తంగా వివరించారు. తదనంతరం సుమారు 100 బైక్ లతో హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, వార్డు సభ్యులు బైరి సునిలు తంగళ్ళపల్లి కుమార్, గుంటి రాజు, చెరువు చైర్మన్ రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి





**దామెర ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** దామెర మండలంలో అర్రివ్ అలీవ్–2026 కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రత చర్యలు చేపట్టారు. వెంకటాపూర్ నుంచి కోగిల్వాయి వరకు రహదారి గుంతలు పూడ్చి, చెట్ల పొదలను తొలగించారు. ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల వారు యువజన సంఘాల వారు మహిళా సంఘాల వారు పాల్గొని వారి గ్రామంలో ఉన్న చిన్న చిన్న రోడ్డు మరమ్మత్తులు స్వచ్ఛందంగా చేసుకుని రోడ్డు ప్రమాదాలను వారి కట్టడానికి సహకరించాలని, మోటు పత్రిక ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సిఐ పి రంజిత్ రావు, ఎస్సై అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యత యోగ ద్వారా సాధ్యం

- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





**హనుమకొండ, ఏప్రిల్13 (ప్రజా జ్యోతి)** యోగ శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించే మార్గమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్రజాపాలన–పురోగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేసి పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగమని, ఇది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన జీవన విధానమని తెలిపారు. నేడు యోగ ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అన్ని దేశాల్లో ప్రజలు దీనిని ఆచరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు.యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనసు, ఆలోచనలు, జీవనశైలిని సానుకూల దిశగా మలిచే శక్తివంతమైన సాధనమని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలు తగ్గి, శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత లభిస్తాయని వివరించారు.ప్రస్తుత కాలంలో ఉద్యోగులు దైనందిన జీవితంలో పని ఒత్తిడితో ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ వహించకపోవడం వల్ల వివిధ వ్యాధులు దరి చేరుతున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక సమతుల్యత పెంపొందడంతో పాటు వ్యాధులను దూరం చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రపంచ వ్యాప్తంగా యోగకు పెరుగుతున్న ఆదరణ మన సంస్కృతికి గర్వకారణమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగను తమ దైనందిన జీవితంలో భాగంగా అవలంబించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యోగ గురువు రవీంద్ర చారి, జిల్లా పర్యాటక శాఖాధికారి శివాజీ, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పౌరసంబంధాల అధికారి ఆయూబ్ అలీ, డీఈ అరుణ,జిల్లా సహకార అధికారి, సంజీవరెడ్డి, డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితర శాఖల అధికారులు, సిబ్బంది యోగాభ్యాసకులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**దామెర ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** దామెర మండలం ఊరుగొండ గ్రామంలో పిఎసిఎస్ పెద్దాపురం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని,మద్దతు ధరను పొందాలని సూచించారు. అలాగే రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి 2400 రూ. లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్ననా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు అందించే పోషక ఆహారంపై అవగాహన సదస్సు



**నర్సంపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా. నర్సంపేట మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్ 02 నెంబర్ కేంద్రంలో టీచర్ గొర్రె రాధమ్మ ఆధ్వర్యంలో.ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు అందించే పోషక విలువలతో కూడిన ఆహారం పై అవగాహన కార్యక్రమం పిల్లల తల్లులతో వంటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గర్భిణీ బాలింత స్త్రీలతోపాటు ప్రీస్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజు పాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందజేయడం ద్వారా నేటి ఆరోగ్యవంతమైన పిల్లలు రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో వంట గదుల పరిశుభ్రత,తాగునీటి శుద్ధి పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.అనంతరం రాష్ట్ర అంగన్వాడి అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీగా నమోదైనప్పటినుండి 5 సంవత్సరాల పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల విద్యను అందిస్తున్నామని.ప్రతి అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చేటట్లు ఏ ఎల్ ఏం ఎస్ సి కమిటీ చైర్మన్,సభ్యులు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్స్,అంగన్వాడి టీచర్స్ పరిశీలించారు.అనంతరం వంటలు చేసిన పిల్లల తల్లులకి మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్,ఎక్స ఎంపీటీసీ రామగోని సౌందర్య,వి ఓ అపరాధపు సంధ్య,ఎక్స ఎంపీటీసీ దార్ల చంద్రమ్మ, సూపర్వైజర్ గుంటి కవిత,ఆర్ పి దాసరి రమాదేవి, హెల్త్ అడ్వైజర్ సునీత, కమిటీ సభ్యులు పోశాల మమత, సామల ఉమా,మెర్గు లలిత,అంగన్వాడీ పిల్లల తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ మహేశ్వరీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ కే తండా గ్రామంలోఇటీవల కామాంధుల చేతిలో హత్య చేయబడ్డ, గుగులోత్ మహేశ్వరీ చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసి, అనంతరం వారు మాట్లాడుతు తక్షణమే ఈ హత్య కు కారణం అయిన నేరస్తులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, స్థానిక నాయకులు అయిన మాలోత్ వసుంధర్, మూడు రవీందర్, నారాయణ, సురేందర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాయినిగూడెం,సర్వా పురంలో ప్రజాదర్బార్

- \- బుధవారం రాజుపేట, మల్లూరు గ్రామాల్లో 'ప్రజా దర్బార్' కార్యక్రమం
- \- ప్రజాదర్బార్ కు హాజరు కానున్న మంత్రి సీతక్క
- \- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మండలం రాయిని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు,సర్వాపురం ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు, బుధవారం మంగపేట మండలం రాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో మధ్యాహ్నం 3 గంటలకు, మల్లూరు గ్రామ పంచాయతీలో సాయంత్రం 6 గంటలకు పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క సమక్షంలో ములుగు మండలంలోని రాయినిగూడెం సర్వపూర్, మంగపేట మండలం రాజు పేట మల్లూరు గ్రామాలలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,నాలుగు గ్రామాలకు చెందిన ఫిర్యాదు దారులు తమ సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ సమస్యలపై దరఖాస్తులను అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీ దారులకు అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ,డిఎఫ్ఓ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,ఆర్డీఓ అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు,అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు,సంబంధత మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీఓలు,ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడమే నా లక్ష్యం

- సర్పంచ్ షిలా హేమలత రత్నాకర్ రెడ్డి




**రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**రాయపర్తి మండలంలో శివరామపురం గ్రామములో బస్టాండ్ వద్ద సోమవారం చలివేంద్రమున ప్రారంభించిన సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి. సెక్రటరీ వీరేంద్ర నాయక్,ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్ వార్డ్ మెంబర్ చెడుపాక అనిత వార్డు మెంబర్ చెడుపాక భరత్ కారోబార్ మహాత్మ గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లుగ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆకుల కమలమ్మ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**గాయపరి ఏప్రిల్13 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికవేడు గ్రామంలోఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆకుల సమ్మయ్య తల్లి కమలమ్మ మృతి తీరని లోటన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆకుల కమలమ్మ చిత్రపటానికి వారి నివాసానికి వెళ్లి నివాళ్లు అర్పించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సమ్మయ్య తల్లి మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, స్థానిక నాయకులు అయిన ఎండీ అంజాద్, ఎండీ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల్లో ఫారెస్ట్ దాడులు ఆపాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్




**ఏటూరు నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** పోడు భూముల్లో ఫారెస్ట్ దాడులు ఆపాలినీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్ చేశారు.

సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ నాగయ్య హాజరై మాట్లాడుతూ గత వారం రోజులుగా ఫారెస్ట్ అధికారుల వలస ఆదివాసి గుడాలపై పడి దౌర్జన్యంగా సాగు భూముల్లో కందకాలు తవ్వుతున్నారని ఇదేమి పద్ధతి అని నిలదీస్తే మిమ్మల్ని ఇక్కడ నుండి వెళ్ళగొట్టి గుడిసెలు జెసిబి లతో కొలగొట్టి మీ భూముల్ని మొత్తం ఆక్రమించుకుంటామని బెదిరిస్తున్నారని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులకు పోడు భూముల పై ఉన్న శ్రద్ధ తునికాకు మోడు నరికించడంపై లేదు కానీ కోట్లాది రూపాయలు 2020 నుండి రావలసిన తునికాకు బోనస్ ను ఫారెస్ట్ ఉన్నత అధికారులు వాళ్ళ ఖజానాల్లో పెట్టుకుంటే సిపిఎం రాష్ట్ర నాయకులు పోరాడి ఆ డబ్బులు క్రిందికి తీసుకువస్తే అట్టి డబ్బులు తునికి ఆకు సేకరణ చేసిన కూలీలకు పంచకుండా కుంభకోణం చేసి అధికారులే దండుకున్నారని(మాయం) చేశారని తునికాకు మోడెం (ప్రునింగ్) చేయకుండా చేసినట్లు లేదంటే ఎంతో కొంత చెల్లించి చేయించినట్లు నమోదు చేయించుకుంటున్నారని ఎవరైనా ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తే వాటికి సంబంధించిన లిస్టు కలలేదార్ల వద్ద ఉంటుంది ఆ లిస్టులు తీసుకురండి అని బుకాయిస్తున్నారని ఫారెస్ట్ అధికారులపై మండిపడ్డారు అదేవిధంగా జాతీయ రహదారులపై ఎలాంటి టోల్గేట్స్ పెట్టే అర్హత లేకున్నా అది ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దండుకుంటున్నారని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం పునరాలోచన చేసి ఎంతవరకు అయితే సాగులో ఉందో అట్టి భూమిని వదిలేసి ట్రెంచ్ ఏర్పాటు చేసుకొని వాళ్ళని ఆందోళనకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోడు వ్యవసాయదారున్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. పోదిల్లా చిట్టిబాబు. టిఎల్ రవి. ఎండి యాకూబ్. బండారి నరసింహులు. తోలెం కృష్ణయ్య. అంకుషావలి. బాలాజు రమేష్. లాజర్. రెడ్డి వెంకట్ రెడ్డి. సమ్మయ్య. దేవయ్య. గంగరాజు. సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మంలో దేశ రక్షణకు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది

- స్వామి అనంతా ఆనంద భారతి
- అనంత సాహితీ ఆశ్రమం హైదరాబాద్



**రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సోమవారం హిందూ ధర్మ మహా సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తిరుమలయపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు ఆరేగూడెం గ్రామ సర్పంచ్ హాజరయ్యారు. అదేవిధంగా తిరుమలయపల్లి, కొండూరు, కొలనుపెల్లి, కేశవాపురం, ఆరేగూడెం, గన్నారం మరియు టీకే తండా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వామి అనంతానంద భారతి (అనంత సాహితి ఆశ్రమం, హైదరాబాద్) తన ధర్మ ప్రసంగంలో హిందూ ధర్మంలో దేశ రక్షణ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా, తల్లి, గోమాత, భూమాతలను ఎల్లప్పుడూ పూజించాలని, అవి మన సంస్కృతి యొక్క మూలస్తంభాలని ఆయన వివరించారు. దేశభక్తి కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తుందని, ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.సామాజిక కార్యకర్త సదా వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ, హిందూ ధర్మం రక్షణకు మరియు దానిని విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి అనుసరించాల్సిన ముఖ్యమైన అంశాలను వివరించారు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యత, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరం, స్వదేశీ ఉత్పత్తుల ప్రాముఖ్యత, అలాగే సమాజంలో సామాజిక సమరసత పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు.హిందూ జాగరణ మంచ్ అఖిల భారత సహ సంయోజక్ శ్రీ పెదబల్లె దేవేందర్ గారు మాట్లాడుతూ, సమాజ సంఘటన, దేశాభివృద్ధి, హిందూ సమాజ చైతన్య పెంపు వంటి రంగాల్లో RSS కీలక పాత్ర పోషిస్తూ, దేశం కోసం ఆలోచించే వ్యక్తుల సమూహాలను నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించిందని ఆయన తెలిపారు.అదే విధంగా, హిందుత్వం ఒక నడవడి అని, సమాజాన్ని ఒక క్రమశిక్షణలో నడిపే వ్యవస్థ అని ఆయన పేర్కొన్నారు. శ్రీరాముడి జీవితం ప్రతి మనిషికి ఆదర్శప్రాయమైన సందేశమని కొనియాడారు. హిందువులు ఇతర మతాల ఆకర్షణలో పడకూడదని, తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాలని ప్రజలకు ప్రబోధించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలను అందంగా ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అలాగే ఒక బృందం ప్రదర్శించిన సాంప్రదాయ నాటిక ఎంతో ఆకట్టుకొని, గ్రామస్థులు వారిని హర్షధ్వనులతో ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో ధార్మిక చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యత, బాధ్యతాభావం, దేశభక్తి వంటి విలువలను బలపరిచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదం పంపిణీ చేయబడగా, ప్రజలు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఇట్లు: ఈ కార్యక్రమానికి అధ్యక్షత గాజవెల్లి నరసింహరాములు (ఆర్మీ సుబేదార్), గడ్డం సురేందర్, మచ్చ రాజు, భూపాల్ రెడ్డి, బక్క ఎల్లయ్య, బారిగెల బాబు (సర్పంచ్), జినుగు అన్వి రెడ్డి (మాజీ ఎం.పి.పి.), ప్రవీణ్, రాజేందర్, రవీందర్ రావు, బక్క బుచ్చమ్మ, గడ్డం నరసింహరాములు, నరేందర్ గారు వహించారు.

## ఇంటర్ ఫలితాలలో రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ – 2026 పరీక్ష ఫలితాలలో నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుమెరుగైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ద్వితీయ సంవత్సరం బీపీసీ విభాగానికి చెందిన ఆల్ఫియా ఆనం 1000 మార్కులకు 978 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలల స్థాయిలో జిల్లా టాపర్ గా నిలిచింది. అదే విధంగా ఎంపీసీ ద్వితీయ సంవత్సరానికి చెందిన కె. సాయి అక్షిత్ 912 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో బీపీసీ విభాగానికి చెందిన బి. సాత్విక్ మోహన్ 440 మార్కులకు 427 మార్కులు సాధించగా, హెచ్ ఈసీ విభాగానికి చెందిన ఎం. పార్థసారథి 418 మార్కులు సాధించి మంచి ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ విద్యార్థులను అభినందిస్తూ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపాల్ అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎంపెల్లి సమ్మయ్య మృతి

- కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ఏటూరు నాగారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద వెంకటపురం గ్రామానికి చెందిన ఎంపెల్లి సమ్మయ్య మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, ఉమ్మగాని రమేష్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మార్చురీలో ఉన్న సమ్మయ్య గారి పార్థివ దేహాన్ని సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకుంటూ ధైర్యం చెప్పారు.ఇకపోతే వైద్యులతో మాట్లాడి పోస్ట్‌మార్టం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి, పార్థివ దేహాన్ని వారి ఇంటికి తరలించే ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.గ్రామంలో సమ్మయ్య మృతి పట్ల ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని నగర ప్రజల నుంచి సమస్యల పరిష్కారం కోసం అందిన ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 85 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్‌కు 40, ఇంజనీరింగ్‌కు 24, రెవెన్యూకు 7, హెల్త్ అండ్ శానిటేషన్‌కు 8, నీటి సరఫరాకు 5, హార్టికల్చర్‌కు 1 ఫిర్యాదు అందాయి. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యుడు డా. గోపాల్ రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డా. రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల హాస్పిటల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలో నిర్మించనున్న 100 పడకల ఆధునిక ఆసుపత్రికి కేటాయించిన దేవాదాయ శాఖ భూమిని ఎమ్మెల్యే నాగరాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థల పరిస్థితులను పరిశీలించి, భూమికి వెంటనే బౌండరీ ఏర్పాటు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కట్టుబడి ఉందన్నారు. పట్టణానికి సమీపంలోనే అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ఈ ఆసుపత్రి ద్వారా నియోజకవర్గంలోని వేలాది మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన చికిత్స అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హాస్పిటల్ నిర్మాణానికి దేవాదాయ శాఖ భూమిని కేటాయించినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు వేగవంతం చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, కౌన్సిలర్లు పాపారావు, కమిలిఖీమానాయక్, దేవేందర్, వాణి కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న, నాయకులు రామకృష్ణ, మహేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

## సర్వాయి పేట లో అర్రైవ్ అలైవ్ పై ప్రత్యేక గ్రామసభ

- పలు గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు





**పలిమెల ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీలో అర్రైవ్ అలైవ్ పై సర్పంచ్ లంగారి రాజు మరియు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్రైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా పలిమెల ఎస్సై జె రమేష్ మరియు సర్పంచ్ లంగారి రాజు సంయుక్తంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలు అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం కాబట్టి ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవించాలని సూచించారు. పలిమెల, పంకెన, సర్వయిపేట మరియు లెంకలగడ్డ గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఆయా గ్రామాల సర్పంచ్ అధ్యక్షతన మహిళలు మరియు ఎనిమిది మందితో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహవీర్ స్కీమ్" గురించి కూడా వివరించడం తో పాటు రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వ్యక్తులను సమయానికి ఆసుపత్రికి చేర్చే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల నగదు బహుమతి ఇస్తుందని వివరించడం తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఎస్సై రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంగారి రాజు, స్థానిక ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాహనదారులు, గ్రామ యువకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా డెమొక్రటిక్ అధ్యక్షులుగా నెల్లుట్ల రవీందర్ రావు



**లింగాల గణపురం, ఏప్రిల్, 13 (ప్రజా జ్యోతి):** –మండలంలోని నెల్లుట్ల ఆర్టిసి కాలనీకి చెందిన నెల్లుట్ల రవీంద్రరావును జనగామ జిల్లా దిమ్మకిరెడ్డి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు తోట రంగయ్య ప్రకటన ద్వారా తెలియజేశారు ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామ్ రాజయ్య ట్రెజరర్ గా దోర్నాల మనోహర్ గారుకార్యవర్గ కమిటీ సభ్యులుగా 11 మంది ఎన్నిక ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ తమరికి అప్పజెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని తెలిపారు.

## హేమాచల క్షేత్రంలో జాతర వేలం పాటలు



**మంగపేట, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమచల కొండలలో స్వయంబు గా వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి మే 06 వరకు జరగనున్నాయి.ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వీరాస్వామి తెలిపారు.కాగా బ్రహ్మోత్సవాలలో భాగంగా తేదీ:20-04-2026 నుండి తేదీ:19-05-20 26 వరకు నెల రోజులకు గాను కళ్యాణ మండపంలో బహిరంగ /సీల్డ్ కొటేషన్ లను పరిశీలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ అధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించగా కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి రూ:2,86,666/- లకు రాజలింగం హుజూరాబాద్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఎన్.మల్లయ్య. దామెర చర్ల, రూ:1,08,000/-, చెప్పుల స్టాండ్ వై.నర్సింహారావు మల్లూరు రూ:6, 000/-, ఫోటోలు తీసుకోనే హక్కు ఏ.ముత్తయ్య.మల్లూరు రూ:5,500/, తలనీలాలు శీలం సత్యనారాయణ.వరంగల్ రూ:2,25,000/-దక్కించుకున్నారు. లడ్డు, పులిహోర వేలంపాట వాయిదా వేసినట్లు, గత బ్రహ్మోత్సవాల కంటే ఈ సంవత్సరం వేలంపాటల ద్వారా రూ:85,166/- అదనపు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పాటదారులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ పోరాటమే రైతుల వద్ద బోనస్ విడుదల

- బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్



**మహాముత్తారం, ఏప్రిల్ 13. ప్రజాజ్యోతి** మండలంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాలు కలిగిన రైతులకు వద్ద బోనస్ విడుదల కోసం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో రైతుల కోసం చేసిన పోరాటం ద్వారానే ప్రభుత్వం దిగి వచ్చి రైతుల ఖాతాలో బోనస్ పైసలు వేసారని బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్ అన్నారు.రైతులు బోనస్ పైసలు ఆలస్యం వలన చాలా ఇబ్బంది పడ్డారు. వారికి మండల బీజేపీ నేతలు రైతులకు ధైర్యం చెప్పి వారి కోసం ధర్నా, రాస్తారోకో చేశారని తెలిపారు . ఇప్పటికైన ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడితే రైతుల సంక్షేమం కోసం మా పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మా మండల నాయకులం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# మంత్రాల అనుమానం.. సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర

- కిరాణా షాపు వద్ద కిడ్నాప్
- నిర్మానుష్య ప్రదేశంలో దారుణ
- దాడి, వీడియో చిత్రీకరణ
- చనిపోయాడని భావించి గల్లీలో వదిలివేత
- 24 గంటల్లో కేసు ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు
- ఐదుగురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు నిందితులు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** నగరంలోని మిల్స్ కాలనీ పరిధిలో సంచలనం సృష్టించిన సురేష్ కిడ్నాప్, హత్యాయత్నం కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వరంగల్ ఏఎస్పీ శుభం ప్రకాశ్ తెలిపారు. సోమవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఎనుకర్ నగర్, ఏనుమాముల ప్రాంతానికి చెందిన తాళ్లపెల్లి రాయలమ్మ తన కూతురిని మంత్రాలు చేసి చంపాడనే అనుమానంతో సురేష్ పై కక్ష పెంచుకుంది. ఈ నేపథ్యంలో రూ.5 వేల సుపారీ ఇచ్చి పసునూరి కళ్యాణ్, భానోతు జగన్, పల్లపు నరేందర్ లతో కలిసి దాడికి కుట్ర పన్నింది. మార్చి 17న ఉదయం సుమారు 10 గంటల సమయంలో నిందితులు సురేష్ ను వడ్డేపల్లి కిరాణా దుకాణం వద్ద బలవంతంగా బైక్ పై ఎక్కించి అపహరించి, కోటిలింగాల గుడి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ పసునూరి కళ్యాణ్ బండరాయితో సురేష్ కాళ్లపై దాడి చేయడంతో పాటు కాళ్లతో తన్నుతూ, ఛాతిపై పిడిగుద్దులు గుద్దాడు. ఈ ఘటనను భానోతు జగన్ సెల్ ఫోన్ లో వీడియోగా చిత్రీకరించాడు. దాడిలో సురేష్ స్పృహ కోల్పోవడంతో అతడు చనిపోయాడని భావించిన నిందితులు, తరువాత ఆటోలో తీసుకువచ్చి అతని ఇంటి సమీప గల్లీలో పడేసి పరారయ్యారు. ఈ కేసులో పసునూరి కళ్యాణ్ (23), తాళ్లపెల్లి రాయలమ్మ (45), పల్లపు నరేందర్ (20), పల్లకొండ జశ్వంత్ (18) తో పాటు ఒక బాల నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మరో ముగ్గురు నిందితులు రాజ్ కుమార్, శివ, పసునూరి సరిత పరారీలో ఉండగా వారి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుల వద్ద నుంచి ఒక ఆటో, నాలుగు మొబైల్ ఫోన్లు, దాడికి ఉపయోగించిన బండరాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులు కళ్యాణ్, రాయలమ్మలకు గతంలోనే ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వరంగల్ ఏఎస్పీ ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ బి. రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారు లు వెల్లడించారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకున్న మిల్స్ కాలనీ పోలీసులను ఏఎస్పీ శుభం ప్రకాష్ అభినందించారు.

## అనుమతి లేని ఆసుపత్రి సీజ్



**నెక్కొండ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వైద్య వ్యాపారంపై వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివ రావు ఆదేశాల మేరకు సోమవారం నెక్కొండలోని ఉపేంద్ర హాస్పిటల్ పై డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో అధికారులు మెరుపు దాడి నిర్వహించి, ఆసుపత్రిని సీజ్ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ఎటువంటి అనుమతులు లేకుండానే గత కొన్ని నెలలుగా ఈ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ సేవలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. ప్రధానంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఈ దాడులు జరిగాయి. గతంలోనూ ఇదే తరహా అక్రమాలకు పాల్పడినట్లు నెక్కొండ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, యాజమాన్యం తీరు మార్చుకోకుండా దందాను కొనసాగిస్తోంది. ఇటీవల ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో తల్లిబిడ్డ మరణానికి దారితీసిన లింగ నిర్ధారణ పరీక్షల వ్యవహారంలో పోలీసులు లోతుగా దర్యాప్తు జరుపుతుండగా, ఈ ఆసుపత్రి పాత్ర వెలుగుచూడటంతో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ.. అనుమతి లేకుండా క్లినిక్లు, ల్యాబ్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, పీసీపీఎన్ డీటీ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ రహేలా తన్వీర్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు




**లింగాల గణపురం, ఏప్రిల్, 13 (ప్రజాజ్యోతి):** –ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రోడ్డు భద్రత వారోత్సవాలు మండలంలోని కుందారం పంచాయతీ కార్యాలయంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. టూ వీలర్ నడిపే సమయంలో (హెల్మెట్), ఫోర్ వీలర్ నడిపే సమయంలో సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. అలాగే ఐఎస్ఐ ధృవీకరించిన హెల్మెట్ ను మాత్రమే ఉపయోగించాలని, తద్వారా ప్రమాదాల సమయంలో తలకు పటిష్ట రక్షణ కల్పించి, ప్రాణ నష్టం తగ్గించవచ్చని వివరించారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్డు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని అన్నారు కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పాలమాకుల రవి, పంచాయతీ కార్యదర్శి కిషోర్ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం



**నర్మెట ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** నర్మెట మండలంలోని బొమ్మకూరు, హన్మంతాపురం, మల్కపేట, అమ్మాపురం, నర్మెట గ్రామాలలో (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మద్దతు ధర రూ. 2389తో కొమురవెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎసర్ల అంజయ్య, ధరవత్ లక్ష్మి, నర్మెట సర్పంచ్ గొపగోని శ్రీధర్ గౌడ్, బొమ్మకూరు సర్పంచ్ బుజ్జమ్మ చందర్, అమ్మాపూర్ సర్పంచ్ రేఖా బాపురాజు, హన్మంతాపూర్ సర్పంచ్ జ్యోతి రమేష్, మల్కపేట సర్పంచ్ మహేందర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర కల్పిస్తూ వారి కష్టానికి గౌరవం ఇస్తోందని తెలిపారు. ప్రతి రైతు నష్టపోకుండా ఆదుకునేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రైతు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందని ప్రభుత్వం విశ్వసిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్యా జయరాం నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జిల్లా ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి బాల్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్, ఉప సర్పంచులు స్వామి, శ్రవణ్, నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజ్ఞాపూర్ శ్రీధర్, సత్యనారాయణ, అశోక్, లాలు, సీనియర్ నాయకులు బిక్షపతి, రవి, కిషన్, అంజయ్య, తిరుపతి, సత్తయ్య, జనార్దన్, శ్రీను, లక్ష్మయ్య, పవన్, బిల్యా, రాజిరెడ్డి, రాజు, చంద్రయ్య, రేణుక, పద్మ, యాదగిరి, ప్రశాంత్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యం

# రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరం

♦ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) : ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యమని రోడ్డు భద్రతపై ప్రజలు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్ లో భాగం గా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. అలాగే ఐఎస్ఐ ధృవీకరించిన హెల్మెట్ లను మాత్రమే ఉపయోగించాలని, తద్వారా ప్రమాదాల సమయంలో తలకు పటిష్ట రక్షణ కల్పించి, ప్రాణ నష్టం తగ్గించవచ్చని వివరించారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు అరైవ్ – అలైవ్ కార్యక్రమ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని 280 గ్రామ పంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి, సమావేశాలను చేపడుతున్నామని, అదే విధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. తదనంతరం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, గ్రామ సర్పంచ్, పంచాయతీ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్రుత్ మృతి తీరని లోటు..!

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



సంగెం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహబూబ్ పాషా కుమారుడు ఎండి అశ్రుత్ (24) అకాల మరణం పట్ల పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం రోజున గవిచర్ల గ్రామంలోని పాషా నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గత కొద్ది సంవత్సరాలుగా కండరాల బలహీనత వ్యాధితో బాధపడుతూ, గత వారం రోజుల క్రితం అశ్రుత్ మరణించడం జరిగింది. ఈ సందర్భంగా అశ్రుత్ ఆరోగ్యం, చదువు గురించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నయం కోసం ఎన్నో ఆసుపత్రులు తిరిగి, భారీగా ఖర్చు చేసినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

**అండగా ఉంటామని భరోసా:**

కుటుంబ సభ్యులను ఓదార్చిన రేవూరి ప్రకాష్ రెడ్డి ధైర్యంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం తరపున మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయి అని వారికి భరోసా కల్పించారు. కుటుంబ సభ్యుల వృత్తి గురించి అడిగి తెలుసుకుంటూ, మహిళా సంఘాల ట్రైనర్లుగా వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, ఎంపీడీవో రవీందర్, సర్పంచ్ బాషిపాక సదయ్య, ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్, వార్డు మెంబర్ బాషీపాక అశోక్, మైనార్టీ నాయకుడు ఎండి పాషా, అధికార ప్రతినిధి జనగాం రమేష్, మాజీ ఎంపీపీ కళావతి నరహరి, కిషోర్ యాదవ్, సురేందర్ గౌడ్, కాజా పాషా, రాములు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ లో దొంగతనం

● నగలు, నగదు దోచుకెళ్లిన దుండగులు

ఖానాపురం / ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) ఖానాపురం మండలం అశోక్ నగర్ లో ఆదివారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన కందిక యాకయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. వేసవి ఉక్కపోతతో తమ దాభాపై నిద్రిస్తున్న యాకయ్య భార్య యశోద మెడలో పుస్తెలతాడును అర్ధరాత్రి దొంగ లాక్కెళ్లాడు. మేల్కొని దొంగను వెంబడించిన యశోద, యాకయ్య దంపతులకు మరో ఇద్దరు దొంగలతో పాటు దుండగులు పారిపోయారు. అంతకు ముందే ఇంట్లోకి వచ్చి బీరువా పగులగొట్టి రూ. 50 వేల నగదు, వెండి, బంగారు నగలు దోచుకున్నట్లు గమనించారు. ఘటనపై ఫిర్యాదు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. దోచుకెళ్ళిన నగల విలువ సుమారు రూ.1.5 లక్షల విలువ ఉంటుందని తెలిపారు. దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

## వాహనాలను అజాగ్రత్తగా నడపొద్దు



నల్లబెల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): మండలంలోని నాగరాజు పల్లె గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు రోడ్డు భద్రత వారోత్సవాల గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎరుకల లలిత గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ నడికే వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వాహనాలు అజాగ్రత్తగా నడపడం వల్ల అనుకోని ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని కావున జాగ్రత్తగా వాహనాలు నడపాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించరు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

● రంగాపురంలో రోడ్డు భద్రతపై కఠిన చర్యలు – గ్రామంలో సేఫ్టీపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభం



నల్లబెల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు రోడ్డు భద్రత వారోత్సవాల పై మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించి, గ్రామంలో భద్రతపై గట్టి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షత వహిస్తూ, ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు గ్రామంలో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు అవగాహనతో పాటు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. గ్రామ రోడ్లపై ముఖ్య సూచనలను సూచించారు గ్రామ ప్రధాన రహదారులపై స్పీడ్ లిమిట్‌ను కచ్చితంగా పాటించాలి పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి రోడ్డు మలుపులు, ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టాలి రాత్రి సమయంలో వీధి దీపాలను సక్రమంగా పనిచేసేలా చూడాలి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయాలి మద్యం సేవించి వాహనం నడపకుండా కట్టడి చర్యలు చేపట్టాలి గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం వాలంటీర్లను నియమించాలి రోడ్లపై చెత్త, మట్టి పేరుకుపోకుండా శుభ్రత నిర్వహించాలని వారు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్మూర్తి , వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, రోడ్డు భద్రతపై చేపట్టిన ఈ చర్యలను స్వాగతించారు. గ్రామంలో రోడ్డు భద్రతను కచ్చితంగా అమలు చేసే దిశగా పంచాయతీ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనుంది.

## ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 258 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పక్షవాతం బాధితునికి వెంటనే సాయం – కలెక్టర్ స్పందన : లింగాల ఘనపురం మండలం, జీడికల్ గ్రామానికి చెందిన మాధవి, తన భర్తకు హార్ట్ స్ట్రోక్ తో పక్షవాతం రాగా, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోని, మెరుగైన వైద్యం అందించి తమను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించింది. అక్కడికక్కడే కలెక్టర్ వెంటనే స్పందించి, ఆయన త్వరగా కోలుకునేందుకు మందులు ఇప్పించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ గోపీరాం, వెంకన్న, డీడబ్ల్యూఓ కోదండ రాములు, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గవిచర్ల గ్రామంలో జనరిక్ మెడికల్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**సంగెం,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున సంగెం మండలం గవిచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ సెంటర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్పొరేట్ మందుల ధరలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్న తరుణంలో,నాణ్యతలో ఏమాత్రం తగ్గకుండా తక్కువ ధరకే జనరిక్ మందులను అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి,పేద ప్రజలకు ఈ కేంద్రం ఒక గొప్ప వరమని,దీని వల్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.జనరిక్ మందుల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి,ప్రతి ఒక్కరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,వైద్య సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళికలో రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభం

- గ్రామస్థాయిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన





**తరిగొప్పుల ఏప్రిల్ 13ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో, అట్టి గ్రామ సర్పంచుల సమక్షంలో గ్రామసభలు ఏర్పాటు చేసి అట్టి గ్రామసభలలో, రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి అరైవ్ మరియు అలైవ్ కార్యక్రమంలో భాగంగాఎంట్రన్స్ మరియు ఎగ్జిట్ పాయింట్లు నో హెల్మెట్ – నో ఎంట్రీ అనే విధంగా బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై, రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఇన్చార్జ్ ఎంపీడీవో దేవేందర్ రెడ్డి గారు, ఎస్ఐ శ్రీదేవి మేడం గారు అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది

## కాపులకానపర్తిలో సీఎస్సీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి..



**సంగెం,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున సంగెం మండలం కాపులకానిపర్తి గ్రామంలోని ఎఫ్ఏసిఎస్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ఆన్లైన్ సేవా కేంద్రంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు మరింత సమీపంలో ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామీణ వివిధ ప్రభుత్వ సేవలను ఒకేచోట సులభంగా అందించేందుకు సీఎస్సీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దొమ్మటి సంపత్,సిఈఓ రమణాచారి,అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ రాధిక శ్రీనివాస్ దంపతులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 13** గణపురం మండల కేంద్రానికి చెందిన ల్యాదల్ల జ్యోతి సుధాకర్ గౌడ్ దంపతుల కుమారుడు సుమంత్ అఖిల ల వివాహ వేడుకలో సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, దేసు ప్రదీప్ పుప్పాల రామారావు మార్త రమణయ్య, ముల్కనూరి కొమురయ్య కసిరెడ్డి వెంకట రమణారెడ్డి మామిండ్ల చంద్రమౌళి గౌడ్ మంచిగా యాది నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో పదవులు పొందిన కాంగ్రెస్ నేతలకు ఘనసన్మానం



**పలిమెల ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదులు పొందిన నాయకులకు సోమవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో మండలానికి చెందిన మధుసూదన రావు ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా మరియు కుమ్మరి అంజయ్య కు కార్యవర్గ సభ్యుడిగా జిల్లాస్థాయిలో పదవులు పొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకుల సమక్షంలో పదవులు పొందిన నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, యూత్ అధ్యక్షులు తొందర్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి తిరుపతి, పలువురు సర్పంచులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల ను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- -సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్



**రఘునాథ్పల్లి,ఏప్రిల్ 13(ప్రజాజోతి )** రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్.అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రఘునాథ్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ దుదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. సోమవారం రఘునాథ్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి అధ్యక్షత వహించగా ఎస్సై పాల్గొని మాట్లాడుతూ. హెల్మెట్ వినియోగం.సీటు బెల్టు ప్రాధాన్యత.డిప్రెషన్ డ్రైవింగ్ నియమ నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు ఈనెల 16వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి. ఉప సర్పంచ్ దేవర యాకయ్య.పంచాయతీ కార్యదర్శి బాలకిషన్. వార్డు సభ్యులు యాదరాములు. ఇమ్మడిశెట్టి అనిత . సురేష్ శ్రీనివాస్. వివో సి ఎ లు మినుముల పద్మావతి కోళ్ల కీర్తన. లక్ష్మి అంగన్వాడి టీచర్లు కవిత శ్రీలత నాగమణి.ఆటో యూనియన్ అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాస్ గ్రామ ప్రముఖులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 13** గణపురం మండల కేంద్రానికి చెందిన ల్యాదల్ల జ్యోతి సుధాకర్ గౌడ్ దంపతుల కుమారుడు సుమంత్ అఖిల ల వివాహ వేడుకలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రామయ్య కళ్యాణ తలంబ్రాలు అందజేత



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 13** చైత్రమాసం కృష్ణ పక్షం బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ తలంబ్రాలను ఆలయ అధికారులు ఉమ్మడి జిల్లా శ్రీరామదాసు సేవ సమితి బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సుభాష్ముదిరాజ్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా శ్రీరామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీరామయ్యకు కోటి గోటి తలంబ్రాల సామూహిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, శ్రీరామ నవమి సందర్భంగా ఆలయానికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.అలాగే, కళ్యాణం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటించి.. ప్రాణాలు కాపాడుకుందాం

- చెన్నారావుపేటలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం





**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**
వాహనదారులు విధిగా రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలని, తద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని నెక్కొండ సీఐ శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాటు పలు గ్రామాల్లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతి వేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో మన వెనకాల వచ్చే వారు, ఎదురుగా వచ్చే వ్యక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సంయమనంతో వాహనాలను నడపాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు పాటిస్తామని, హెల్మెట్ లేకుండా వాహనం నడపబోమని ప్రజలతో పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు



**మహాముత్తారం,ఏప్రిల్ 13. ప్రజాజ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార సేవలు అందించిన గొప్ప నాయకుడు మంథని ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వారి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పక్కల సడవలి, పిసిసి మెంబర్ బెల్లంకొండ కృష్ణయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కొండ గొర్ల బాపు, మాజీ జెడ్పీటీసీ లింగమళ్ల శారదా దుర్గయ్య, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు గట్ల దేవేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్, ముక్కెర రాజమల్లు గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పాగే రాజయ్య, మహిళా మండల అధ్యక్షురాలు, సుజాత,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, రత్నం సడవలి, జిల్లా కార్యదర్శి, తొలం వెంక టేశ్వర్ మాజీ కోఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, మండల కాంగ్రెస్ కార్యదర్శి, మోతుకూరి రవి, మేకల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి, మహిళా మండల ఉపాధ్యక్షురాలు, బౌతు రమ్య, సర్పంచులు, ముక్కెర రజిత రాంనారాయణ గౌడ్, జాటోత్ రాజు నాయక్, సగులం అనసూయ నరసింహ, బెల్లంకొండ సమ్మయ్య, చీపురు రాజక్క మల్లయ్య, పు లిచే సుమలత రాజు, బంధం బసవయ్య, స్తంభంపల్లి పిపీ గ్రామ ఉప సర్పంచ్ జనగాం శంకర్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, వార్డ్ మెంబర్లు ముక్కెర రాజు, జాడి శ్రీకాంత్, జనగాం రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, కనకనూరు మాజీ అత్కర్ సర్పంచ్ పోశయ్య,నూకల రవి, గోక శ్రీనివాస్, గండికామారం గ్రామ శాఖ అధ్యక్షుడు, భాస్కర్ నాయక్, సింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు హట్కర్ రాకేష్, కొండగొర్ల అశోక్, గుండాల మహేందర్, లింగమల్ల రాజు, శ్రీపతి శ్రీనివాస్, మంద జనార్ధన్,మరియు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజమే లక్ష్యం కావాలి

- జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు.
- అవగాహన కల్పించిన విద్యార్థుల నాటిక







**చెన్నారావుపేట, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని జయముఖి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో పొగాకు వ్యతిరేక చైతన్య ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రజలను ఆలోచింపజేసింది. పొగాకు ఉత్పత్తుల వల్ల వచ్చే క్యాన్సర్ ఊపిరితిత్తుల వ్యాధులు ఒక కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేస్తాయో విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి వాహ్వా అనిపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యదా నిషాత్ ఫాతిమా మాట్లాడుతూ.. పొగాకు మహమ్మారి వ్యక్తికే కాకుండా సమాజానికి శాపమని, యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పప్పుల కీర్తి ప్రియ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఫార్మసీ విద్యార్థులపై ఉందన్నారు. మరో ప్రొఫెసర్ రమ్య మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపు శ్వేత మాట్లాడుతూ.. సేవా శిబిరాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి పొగాకు అనర్థాలపై ప్రచారం చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం వాలంటీర్లందరూ పొగాకు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. వారం రోజులుగా చేపట్టిన స్వచ్ఛ భారత్ వ్యాక్సినేషన్ అవగాహన, హెల్త్ క్యాంప్ నివేదికలను సమర్పించారు. చురుగ్గా పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం గడ్డపై రైతు సంబరం...

### అందుబాటులోకి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం..!

- ప్రతి గింజనూ కొంటాం..రైతులకు జిల్లా కలెక్టర్ సత్య శారద భరోసా..
- దళారులను నమ్మొద్దు..ప్రభుత్వ కేంద్రాలనే ఆశ్రయించండి..ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**సంగెం,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):**రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ సత్యశారద పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా మాట్లాడుతూ..కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన నగదును ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తామని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..రైతులు ఆతురత పడి తక్కువ ధరకే దళారులకు అమ్మి నష్టపోవద్దని,ప్రభుత్వ కేంద్రాల్లో మద్దతు ధర పొందాలని అన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా నీడ,తాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని తెలిపారు.రైతులు తమ పంటను సరైన పద్ధతిలో ఆరబెట్టి,నిర్ణీత తేమ శాతంతో తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల ప్రజాప్రతినిధులు సోసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాద రావు చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**పలిమెల ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార సేవలందించిన గొప్ప నాయకుడు, మంథని ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మండల నాయకులు ఘనంగా ఏర్పాట్లు నిర్వహించి ఆయన చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండె బోయిన చిన్నన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితభావం తో పనిచేసిన అరుదైన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతూ, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలు మంథని ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది వేసినవని, శ్రీపాద రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రజలకు సేవ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిన్నీటి మధుసూదన్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి అంజయ్య, లెంకల గడ్డ సర్పంచ్ మంజుల, పంకేన సర్పంచ్ వైకుంఠ, సర్వాయిపేట సర్పంచ్ లంగారి రాజు, మోదేడు సర్పంచ్ స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.